మంధనీ పద్యసాధన బృందము సమర్పణ
బాలకవి, అష్టావధాని
చిరంజీవి. వింజమూరి సంకీర్త్య శర్మగారి,
10 వ , అష్టావధానము
తేది: జూలై 12, 2026

చి. వింజమూరి సంకీర్త్య అష్టావధానము – జూలై 12, 2026

మంథనీ పద్యసాధన బృందముల మరియు పద్యగురువు బ్రహ్మ శ్రీ కొల్లారం ప్రకాశరావు గారు Richmond, VA అమెరికా వారి ఆధ్వర్యవంలో తేది 12-2026 భారతకాలమాన ప్రకారం,సాయంత్రం 6.00 గంటలకు, బాలకవి, అష్టావధాని చిరంజీవి, వింజమూరి సంకీర్త్య శర్మగారి, పదొవ, అష్టావధానమునకు స్వాగతం🙏

నిర్వాహకులు:

అధ్యక్షులు పద్యగురువులు **శ్రీకొల్లారం ప్రకాశరావు గారు**, USA

ముఖ్యఅతిథి అవధాన రాజహంస, అవధాన భీష్మ **శ్రీ ముద్దు రాజయ్య గారు**

ప్రత్యేక అతిథి జీవన సాఫల్య పురస్కార గ్రహీత, **శ్రీమతి డా. రంగి కమల గారు**,

ఆత్మీయ అతిథి పద్య విద్యా పోషక **శ్రీమతి సువర్ణ విజయలక్ష్మి గారు**, Canada

సంచాలకులు **శ్రీ నేమాని ప్రసాద్ గారు**

వ్యవహర్తలు:

అవధాన ప్రియ **శ్రీ గెంటేల జగదీశ్చంద్ర కుమార్** గారు

గీర్వాణ బాషారసజ్ఞ **శ్రీ రంగి సత్యనారాయణ శాస్త్రి గారు**

పద్య విద్యా పోషక **శ్రీమతి పర్వతనేని శ్రీసత్య గారు**, USA

జీవన సాఫల్య పురస్కార గ్రహీత **శ్రీ కొత్తూరు వెంకట్ గారు**, USA

పద్యకవి **శ్రీ పి.ఎల్. నాగేశ్వర రావు గారు**

పృచ్ఛకులు:

నిషిద్ధాక్షరి "సాహిత్యకిరణ్ "మాష్టర్ వరుణ్ ఆదిత్య USA

సమస్య కుమారి సత్య యశస్విని వేదుల USA

దత్తపది కుమారి శ్రేష్ఠ విష్ణుభొట్ల USA

వర్ణన కుమారి ఇంద్రాక్షి అయ్యల సోమయాజుల USA

న్యస్తాక్షరి మాష్టర్ సుబ్రమణ్య జితామిత్ర వేదుల USA

ఆశువు మాష్టర్ జస్విత్ బోరా (వెల్గటూర్ (TS) ఇండియా)

చిత్రానికిపద్యం మిష్టర్ వేదవ్యాస్, విష్ణుభొట్ల (వరంగల్ (TS) ఇండియా)

అప్రస్తుతప్రసంగం కుమారి సుబ్రమణ్య మిహిరవేదుల USA

అందరికి సాదరాహ్వానము🙏

అష్టావధానము. ఆదివారము 12 July 2026. 6:00PM IST అనగా USA 8:30AM EST

మంథనీ పద్యసాధన బృందములు

(Founded 3 March 2017)

(WhatsApp) 01-703-728-4757

సమర్పించు

స్థాపకులు

పద్యగురువు బ్ర.శ్రీ. కొల్లారపు ప్రకాశరావు శర్మ

జీవనసాఫల్య పురస్కార గ్రహీత, వేదాంగాచార్య, పద్యశంకర పద్యద్రోణ, సాహితీశ్రీ, పద్యశిక్షకశిరోమణి, Richmond, VA, USA

అష్టావధానము

బాలకవి, అష్టావధాని

చి. వింజమూరి సంకీర్త్య శర్మ

Hyderabad

10వ అవధానము

YouTube లింకు మంథనీ అవధానవేదిక WhatsApp group లో అవధానము సమయానికి పెట్టబడును. Click To Join Now

Zoom అవధానములో మాట్లాడు వారికి:

Meeting ID:460 083 6867 PassWord: 4600836867

https://us02web.zoom.us/j/4600836867
Password: 4600836867

అధ్యక్షులు	ముఖ్య అతిథి	ప్రత్యేక అతిథి	ఆత్మీయ అతిథి
శ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మ పద్యగురువు Richmond, VA	శ్రీ ముద్దు రాజయ్య అవధాన భీష్మ, అవధానరాజహంస Hyderabad	శ్రీమతి Dr. రంగి కమల, Ph.D. (Telugu) జీవనసాఫల్య పురస్కార గ్రహీత, Charlotte, NC	శ్రీమతి సువర్ణ విజయలక్ష్మి పద్యవిద్యాపోషక Montreal, Canada

అవధాన సంచాలకులు	వ్యవహర్తలు				
శ్రీ నేమాని ప్రసాద్ "ముంబాయి అవధానవేదిక" Mumbai	శ్రీ గెంటేల జగదీశ్ చంద్రకుమార్ శతకకర్త, అవధానప్రియ, Hyderabad	శ్రీ రంగి సత్యనారాయణ శాస్త్రి గీర్వాణభాషారసజ్ఞ Hyderabad	శ్రీమతి పర్వతనేని శ్రీసత్య పద్యవిద్యాపోషక, శతకకర్త Winfield, IL	శ్రీ వెంకట్ కొత్తూర్ జీవన సాఫల్యపురస్కార గ్రహీత Ashburn, VA	శ్రీ PL నాగేశ్వర రావు Hyderabad

పృచ్ఛకబృందము

నిషిద్ధాక్షరి

"సాహిత్యకిరణ్"
మాస్టర్ వరుణ్ ఆదిత్య
నండూరి
B.S. 1st Year
Austin, TX

సమస్యాపూరణము

కుమారి సత్య యశస్విని
వేదుల
7వ తరగతి
Detroit, MI

దత్తపది

కుమారి శ్రేష్ఠ విష్ణుభొట్ల
11వ తరగతి
Herndon, VA

వర్ణన

కుమారి ఇంద్రాక్షి
అయ్యలసోమయాజుల
9వ తరగతి
Ashburn, VA

న్యస్తాక్షరి

మాస్టర్ సుబ్రహ్మణ్య
జితామిత్ర వేదుల
5వ తరగతి
Detroit, MI

ఆశువు

మాస్టర్ జస్విత్ బోరా
10వ తరగతి
Velgatur, TS

చిత్రానికి పద్యము

మిస్టర్ వేదవ్యాస్ విష్ణుభొట్ల
MBA 1st Year
Warangal, TS

అప్రస్తుతప్రసంగము

కుమారి సుబ్రహ్మణ్య
మిహిర వేదుల
B.S. 1st Year
Detroit, MI

Fast track. కవిగానో కవయిత్రిగానో పేరు తెచ్చుకొనండి.

మంథనీ పద్యసాధన బృందములు

No fee. Join Chandassu Classes (10 Lessons 10 weeks). On Zoom.

Free SoftCopy (206 pages) book.

Download Free: Archive.org OR Text WhatsApp: USA 01-703-728-4757

చి. వింజమూరి సంకీర్త్య (10 వ తరగతి) గారి అష్టావధానము – జూలై 12, 2026

అవధాని చి. వింజమూరి సంకీర్త్య గారి విజయ గణపతి వినాయక ప్రార్థన

మ.కో.

శ్రీవినాయక సిద్ధి దాయక చిత్తమందున నిల్పియున్

దేవవందిత సద్విభాసిత తీక్ష్ణదంత సుధామయా

త్రోవ జూపుచు గావు మమ్ముల తోయజాక్ష గజాననా

సేవలంబ్రణుతించిజేసెద చింతలేక గణాధిపా

శారదామాత ప్రార్ధన :-

చ.

కరమునబట్టి పుస్తకము; కచ్ఛపిమీటుచు దివ్యవాణియై

సురుచిర రూపమందునను శోభలుగూర్చెడు హంసవాహినీ

నిరతము భక్తితోడ నిను నేను భజించెద వాగ్వధూటి నీ

కరుణను జూపుమాయిలను కామితదాయిని దేవి శారదా!

శ్రీ తటవర్తి శ్రీ కళ్యాణ చక్రవర్తి గారు మా గురువుగారికి సంస్మరిస్తూ :-

సీ.

అవధానముల తోడనాలయంబుల వృద్ధి

శతశతకములచే శాస్త్రరేవ

ధారుణిఃబచ్ఛగ తరువులతో జేయ

పారాయణల జేత భక్తిఃనాట

పద్యపక్షములచే పద్యార్చనల జేసి

నవతరాలకు బంచ కవితలిలను

భారతీ కృపతోడ భవ్య కాంతులఁ జిమ్మి

తటవర్తి గురుకుల ధరణుఁడౌచు

తే.గీ.

దివ్య రీతిని పెంచగ తెలుగుభాష

వివిధ దేశములందున వీనులలర;

భవ్య సద్వధానార్చన భారతీశ!

గురువరేణ్య! కల్యాణాఖ్య! గొల్తుమిమ్ము....!

అవధాన పరిషత్

మ.కో.

పద్యసంపద సంతసమ్ముగ పంచిపెట్టగ పెద్దలే

వేద్య రూపి సరస్వతీ సతి వెల్గుచుండగ నద్దరిన్

విద్యతో వినయంబు నేర్పెను వేడ్కగా పరిషత్తుయే

సద్యశస్సును మాకుగూర్చిన సద్గురావళి సన్నుతుల్

కొల్లారపు ప్రకాశరావు గురువుగారిని సంస్మరిస్తూ

ఉ.

పద్యము శిష్యసంతతికి భవ్యమహద్గతి నేర్పుచున్ సదా

విద్యను దేశదేశముల వేడ్కగ బంచుచు వెల్గులీనగన్

హృద్యవచోవిలాసమయ హేరవధానము నిర్వహించగన్

వేద్యమునందజేయుచును పేర్మిని గొల్తు బ్రకాశవర్యులన్

పృచ్ఛకులను సంస్మరిస్తూ

ఉ.

అందరు పద్యపాఠకులు నందరు సత్కవనామణుల్ గదా

యందరు శాస్త్రపాండితులు నందరు సత్యసుకీర్తివంతులే

చందన సద్వధానమున శక్తినొసంగెడు దాతలే గదా

అందిలచేతువందనములందరికిట్లు వహింపుడస్త్రముల్

1.నిషిద్ధాక్షరి – వరుణ్ ఆదిత్య – సుందరకాండ – కందము

నిషిద్ధాక్షరాలు బ్రాకెట్ లో సూచింపబడినవి.

(హ) శ్రీ(ల)మ(త)య (స)మౌ(గ) ధీ(శ)ద(స)ంబై

(వ)ధామ(స)ము (భ)ని(న)డి (ర)తా(బ)ను కు(శ)జ(మ)కు ధా(ర) టి(న)గ

(మ)ని(ర)ల్పన్

కం.

శ్రీమయమౌ ధీతంబై

ధామము నిడి తాను కుజకు ధాటిగ నిల్పన్

రామునికి తెలుప హనుమయె

క్షేమంబను వార్త దాటె శ్రీయుత జలధిన్

2. సమస్య – యశస్విని వేదుల – తేటగీతి

“పులియె మనకు మంచి ఇరుగు పొరుగు నిజము

తే.గీ.

వనము నందున విహరించు భవ్య జీవి

తనను బంధించి హింసించి తనరు కంటె

మనిషి యగు వాడు కల్పించ మంచి గృహము

పులియె మనకు మంచి యిరుగు పొరుగు నిజము

3. దత్తపది - శ్రేష్ఠ విష్ణుభొట్ల – తేటగీతి

"రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న" - పదాలతో మహా శివ స్తుతి

తే.గీ.

శంకరా మహా దేవ నిన్ సంస్తుతించి

అసుర శత్రుఘ్న యన్చు నిన్నభినుతించి

మమ్ము లక్ష్మణులను జేయ మహిమ తోడ

భరతుడవగుము నీ విట భవ్య రూప

4. వర్ణన – ఇంద్రాక్షి అయ్యల సోమయాజుల – తేటగీతి

అడవిలో ఎగురుతున్న పక్షి ఒక పండును చూసి ఏమనుకుంటుంది? ఏమి చేసింది?

తే.గీ.

చూచితిని యహా! నేనొక చూత ఫలము

పెడలి యొక పట్టు పట్టెద వేడ్క గలుగ

యనుచు చిలుక యొకటి వేగ యాకసమును

వీడి చేరెను చెట్టును విందు గొనగ

5. న్యస్తాక్షరి – జితామిత్ర వేదుల – తేటగీతి

1వ పాదము 4 వ అక్షరము – 'కి'

2వ పాదము 8 వ అక్షరము – 'జ్ఞ'

3వ పాదము 6 వ అక్షరము – 'ల్ప'

4వ పాదము 4 వ అక్షరము – 'తే'

తే.గీ.

విద్య నా(కి)డి గురువులై పేడ్క తోడ

సకల వేద కావ్య(జ్ఞ)! మీ చరణములను

విడిచి సత్క(ల్ప) వృక్షమున్ విడువ దగునె

కాన నే (తే)టగీతి లో ఘనము గొలుతు

6. ఆశువు – జస్విత్ బోరా – ఆటవెలది

నది ప్రవాహము

ఆ.వె

కొండ నుండి పారి కోర్కెలు దీర్చగా

పంట పైరులకును పంచి నీరు

గల గల యని యురుకు జలపాతమై భువి

కాన నదియె మనకు ప్రాణ మగును

తొలకరి వాన మట్టి వాసన

ఆ.వె

వాన ప్రేలు గాగ వీణయే నేల యౌ

పలుక స్వరముల నిక పటపట యని

మట్టి వాసన యది మనము రంజిల్లగా

జేయుగాన జూడ చింత దీరు..

7. చిత్రానికి పద్యము – వేదవ్యాస్ విష్ణు బొట్ల – శివ తాండవము

ఆ.వె

తరికిట తకధిమిత తక్కిట తజ్ఝణు

తకతరిగిణత యను తాళమందు

సకల జగము మెచ్చ సతి తోడ నాడగా

తాండవమును శివుని తలచి కొలుతు

మాతృత్వము

ఆ.వె

అడుగు వేయ నేర్పి యనురాగమున్ జూపి

చేతిని వదలకయె చెంత నుండి

తొలి గురువయి తాను తొలి నేస్తమై సదా

తల్లియే మన తొలి దైవమగును

పున్నమ రాత్రి అందము

ఆ.వె

షోడశ కళల నిట సొంపుగా గలుగుచు

చల్లగా మెరియుచు సంతసమును

పంచి సతము నీవు పౌర్ణమి నాడున

వెలుగు చందమామ! వెతలు దీర్చ

సెల్ ఫోను – ఆటవెలది

ఆ.వె

పొడిమి డబ్బ వంటి పొట్టి సెల్ఫోనిదే

పట్టినంత మనకు పట్టు పిచ్చి

వదిలినంత వదులు వదిలింప కష్టమే

వదులు మయ్య మనుజ! కదులు మయ్య!

8. అప్రస్తుతము – మిహిర వేదుల

1. కృష్ణుడు ఎందుకు ఎప్పుడూ పసుపు వస్త్రాలే వేసుకుంటాడు ఎప్పుడైనా నల్ల వస్త్రాలు వేసుకుంటాడా?
2. కొండలు ఒకప్పుడు ఎగర గలిగేవంట. ఇప్పటి కాలంలో ఒకవేళ మళ్లీ ఎగర గలిగితే అవి సరదాగా ఏం చేస్తాయి?
3. ఎవరైనా చీమల మీద తొక్కబోతే అవి ఏమని అరిచి వాళ్ళని ఆపుతాయి.
4. చిన్నచూపు అనేది ఉంది... మరి పెద్దచూపు ఎక్కడ వాడుతారు?
5. వంకాయకి వాఙ్మయానికి తేడా ఏమిటి?
6. చైనా కోడి ఆకారంలో ఉంటుంది. అక్కడివాళ్లు ఎక్కువగా కోడి తింటారట. మరి భారతదేశం ఎందుకు బొంగరం ఆకారంలో ఉంది? వాళ్లు బొంగరం తింటారా?
7. ఒక celebrity cartoon character (Peppa pig/ Chota Bheem) ఒక దేశపు రాజు train లో కలిసి ప్రయాణం చేస్తున్నారు. Chai తీసుకొచ్చినతను వీళ్లిద్దరిలో ఎవరికి ఎక్కువ గౌరవం ఇస్తాడు?
8. పొడి పొడి ప్రశ్నలుంటే తడితడి ప్రశ్నలెలా ఉంటాయి.
9. ఇంట్లో దోమ వస్తే బావుంటుందా లేక ఈగా?
10. ఏ ఆట లో shoes కంటే పాదుకలు వేసుకుంటే మంచిది?

11. నీరు త్రాగితే నీరసం పోతుందంటారు. నీరసం లో నీరెందుకుంది?

12. పట్టు ఖరీదైనదా?

13. "రొక్కమిచ్చుటకు నే ముక్కంటిచెలి కాను" అన్నాడు త్యాగరాజు. ముక్కంటిచెలి ఏమి రొక్కము ఇవ్వగలదు ఆవిడ?

14. రంగస్థలానికి రంగులకి సంబంధం ఏమిటి?

15. జెండా ఆకాశంలో ఎగురుతుంది. నెలవైపు ఎగుర వెయ్యవచ్చునా?

16. మాటలు ఆడుతారు, పద్యాలు పాటలు పాడుతారు, కవితలు ఎం చేస్తారు?

17. దత్తపది అంటారెందుకు? దత్త నాలుగు, దత్త ఐదు అనవచ్చు కదా?

18. పాలు, పెరుగు, పంచదార లాంటి తెల్లటివన్నీ ప తో ఎందుకు మొదలవుతాయి?

19. గురువుని ఆంగ్లంలో 'టీ'చర్ అని ఎందుకంటారు? 'కాఫీ'చర్ అనవచ్చు కదా.

20. రైలు పట్టాలు ice cream తో తయారైతే ఎలా ఉంటుంది?

21. శ్రమ నుంచి break విశ్రామము. మరి విరామం అంటే రామం నుంచి break ఆ?

పృచ్ఛకుల ప్రశ్నలకు వారి సిద్ధం చేసుకున్న పద్యాలు మరియు ప్రశంస పద్యాలు

1. నిషిద్ధాక్షరి - వరుణ్ ఆదిత్య

ప్రశంస పద్యము:

అనుష్టుప్:

పదధారప్రవీణాయ

సంకీర్త్యాయ మహౌజసే

ప్రార్థయే తం భవానీశ

మాయుష్కామ్యార్థసిద్ధయే

2. సమస్య – యశస్విని వేదుల

"పులియె మనకు మంచి ఇరుగు పొరుగు నిజము

తే.గీ

చెట్టుపై గూటి నుంచి చూచిన తెలిసెను

పాము యెలుగుబంటి పులికి భయపడంగ

శత్రువైనా బలమె! మాకు మిత్రుఁడౌచు

పులియె మనకు మంచి యిరుగు పొరుగు నిజము!

ప్రశంస పద్యము:

తే.గీ.

తెలుగు ద్వారము నుండి భాసిలుచునుండు

ధారణముజేయు నవధాని తలచి చెప్పు!

పద్యరచనచే సంకీర్త్య ప్రజ్ఞ చూపె

ప్రశ్నడిగి నేనానంద పడితి చాల!

3. దత్తపది - శ్రేష్ఠ విష్ణుభొట్ల – తేటగీతి

తే.గీ.

రామ నామ నిరత జప రమ్య చరిత!

లక్ష్మణార్చిత పదపద్మ! లలితమూర్తి!

భరత శాస్త్ర వినోద! ఓ ప్రమథనాథ!

సర్వ శత్రుఘ్న దాహక శర్వ దేవ!

ప్రశంస పద్యము:

తే.గీ.

స్మరణ ప్రజ్ఞయు, ధారణ శక్తి కలిగి

పృచ్ఛకుల మెప్పు పొందుచు పృథ్వి గెలుచు

ఆటవలె పద్య శరముల వేటు వేయు

రాజు సంకీర్త్య శర్మ బలావధాని!

4. వర్ణన – ఇంద్రాక్షి అయ్యల సోమయాజుల

తేగీ.

అడవికందము నిచ్చెను ఆమ్రఫలము!

ఆకు పచ్చచెట్టున మధురామ్రఫలము!

అక్కడ చిలుక చూచెను ఆమ్రఫలము!

అప్పుడు కొరికి తిన్నది ఆమ్రఫలము!

ప్రశంస పద్యము:

తే.గీ.

బాగు! పలికెడు పలుకులు వర్ణనముల

తేటగీతులాట వెలదుల్ నేటి దినము

నద్భుతము పద్యములు చాల యలరజేసె

నింద్ర సూర్య గణములతో యెనిమిదడుగ౹

5. న్యస్తాక్షరి – జీతామిత్ర వేదుల

తే.గీ

కాంతి నో*కి* ధూళి యెగుర గలిగినట్లు

గురుని చూపుల ప్ర*జ్ఞ*యు మరుగు వదలి

తేల, మది ని*ల్వ* సాహితీ దీప్తి యందు

తెలుగు *తే*నెల మూటని తెలిసె నిపుడు

ప్రశంస పద్యము:

తే.గీ.

పదవ తరగతిలో వ్రాసి పద్యములను

పదవ యవధానమును జేసె పాడిగాను

పద్య విద్యను సంకీర్త్య బాగ నేర్చె

నాకు నచ్చి న్యస్తాక్షరి నందమయ్యె

6. చిత్రానికి పద్యము - వేదవ్యాస్

ఆ.వె.

తల్లి మొకము జూచి తనయుండు నవ్వెను

ముదము చేత చిన్ని ముఖము తోడ

జనని మురిసి పోయె చంటి బిడ్డను చూచి

మధురమైనది గద మాతృ కూర్మి

ఆ.వె.

డమరు నాద మొకటి ఢమఢమ ధ్వనియించె

జటన గంగ పొంగె జాలువార

గౌరి కాలి యందె ఘల్లున మ్రోగెను

సృష్టి లయల నాట్య సృజన కొరకు

ఆ.వె.

కంటి చూపు తగ్గు, కాలము వృథయౌను

నిద్ర కరవు కాగ నిశిన చూడ

మాయ తెరను చూసి మనుషులు చెడుదురు

ఫోను చేతి యందు వొదిగి పోగ!

ప్రశంస పద్యము:

ఆ.వె.

అష్ట కవుల నుండి యడిగిన ప్రశ్నలు

తలపు నందు నిలపి ధైర్య ముగను

పద్య రూపముననుబదులిడు చతురుడు

అవనిలోననీ యవధాని యశము గొనుత

7. అప్రస్తుత ప్రసంగము – మిహిర వేదుల

ప్రశంస పద్యము:

కం.

అష్టావధాన వేదికఁ

గష్టమయినఁ ధ్యాస నిల్పి కవితల్ గూర్చెన్

సృష్టించు జవాబులఁ గడు

స్పష్టత నొందె సరదాప్రసంగపు టూహల్

నిర్వాహకులు, విశిష్ట అతిథుల స్పందన, ప్రశంస:

1. పద్యగురువు కొల్లారపు ప్రకాశరావు శర్మ,

కం.

బాలకవులు పృచ్ఛకులై

బాలుడు సంకీర్త్య శర్మ భాసురముగ తాన్

గ్రాలగ జేసె వధానము

శ్రీలను వీరల కొసగుము కృపగొని వాణీ!

శా.

శ్రీవాణీ వర దివ్యరూపమగుచున్ చిన్నారులే జేసెడీ

ఠీవిన్ గొల్పు వధాన యజ్ఞ మిడెనా డెందంబుకున్నూరటన్

భావింతున్నిక పూర్వవైభవము సంప్రాప్తించు పద్యాలకున్

సేవా భావపు నా శ్రమంబిక ఫలించేనంచు నే నమ్మెదన్

2. శ్రీమతి. శ్రీసత్య పర్వతనేని

మత్తేభము

అవధానంబులు వింజమూరికిట నాహ్లాదంపుటాటల్ గదా

కవనంబల్లగ ముచ్చటౌ మధురమౌ ఘట్టంబులే తానిటన్

చవులన్ పుట్టగ పూరణల్ సలిపెనే సాహిత్య కేళిన్ భళీ

వివరించంగను సంతసంబవుగ నీవేళన్ వధానంబునన్

కందము:

చదివెడిది పదవ తరగతి

విదితము ఛందము సులువయె పిన్నవయసునన్

మదినిండుగ పద్యములే

ఇదికద సంకీర్త్య భళిర ఎంతనిచెప్పన్

3. వెంకట్ కొత్తూర్

కందము:

చిచ్చర పిడుగులు బాలలె

అచ్చెరు వొందేడి రీతి యవధా నమునన్

వచ్చిరి అవధాని గొకరు

మెచ్చగ పృచ్ఛకుల వోలె మిగిలిన వారున్

4. శ్రీమతి. రంగి కమల

సీసము:

అష్టావధానంబు నవలీలగా జేసి

అందరి మెప్పును బొందినావు

పిన్న ప్రాయమునందు ప్రియముగా రాణించి

అలవోక బద్యముల్లల్లినావు

తల్లిదండ్రులు తపోధనమని యెంచియు

విద్య నేరిపినారు   వినయగతిని,

వివిధాంశములనెల్ల వినసొంపుగా చెప్పి

తెలుగు భాషకు నంజలుల నిడితివి

తే. గీ.

చెంత చదువులమ్మయె నిన్ను చేర్చు కొనగ

నాట్యమాడుత నీ రచనలన గ్రాలి

పలువురి ప్రశంసలనుగొని ప్రజ్ఞతోడ

ప్రగతి పథమున పయనించు భాసురముగ

5. శ్రీమతి. సువర్ణ విజయ లక్ష్మి

సీ:

చిన్నారి వయసులో చెలువొందు పాండిత్య

మలవరించెన్నిట యద్భుతముగ

పృచ్ఛకులెల్లరు బృందముగా వచ్చి

ప్రశ్నల నడుగంగ పరవశముగ

నవ్వుల పువ్వుల నందనవనముగ

నవధాన సభ రీతి నవధరించు

మేటి ప్రేక్షకులంత మెచ్చగ తన చమ

త్కార పద్యములను చేరిచెనిట

తే.గీ.

బాల సంకీర్త్య శర్మని పాటవమును

సభయె పరవశమందుచు సన్నుతించె

సృజన విజ్ఞాన తేజ విశేష గరిమ

అష్టదిశలాన సాహిత్యమలరె నిపుడు

6. అవధాని శ్రీ. ముద్దు రాజయ్య

తే.గీ.

బాలుడవధాని సంకీర్త్య ప్రాకటముగ

బాలప్రష్టప్రశ్నల గొని ప్రౌఢునట్లు

తగు సమాధానముల నిచ్చి తనిపె సభను

వాణి యాతని బ్రోచుత పలు విధముల.

తే.గీ.మా.

బాలురయ్యు వధానపు ప్రష్టలెల్ల

కేళివలె ప్రశ్న లడుగ సంకీర్త్య వధాని

యుత్తరము లిచ్చె మురిసి బుధోత్తములును

వినుచు నుతియింప నాతని వివిధగతుల.

మహితసంచాలకులుగ నేమానివారు,

భూరిశిక్షకులుగను కొత్తూరువారు

తనర గురువు ప్రకాశ్ రావు దర్శకులుగ

వరలె నవధాన మింద్రచాపంబు వోలె.

7. శ్రీ. గెంటెల చంద్ర కుమార్

తే.గీ.

బాలు నవధాన మంత ప్రవాహమనగ

దగినదే, వయసున చిన్న, ధార గొప్ప,

ధారణంత యద్భుత రీతి తలచ గాను

జయము నీకు సంకీర్త్యుడా జయము జయము

సీ.

అక్షర సత్యమై యవధానములు భవ్య

రీతిలో నుండగ శ్రీకరంబె

పద్యము లల్లుట పాండితీ గరిమయె

పూర్వీకు లొసగిన పుణ్య మిదియె

చదువులతల్లి దర్శనము పొందగచేసి

స్తుతులుగా నర్పించు సుమము లవియె

దీక్షతోనుడివిరేధీమతులందరు

చక్కనివిద్యలచదువరులకు!

తే.గీ.

తెలుగురాష్ట్రములందునతీరుగాను

సలుపబడు నవధానపు సంబరములు

కీర్తి పెంచె తెలుగుతల్లికి జగమందు

బాలబాలికల పటిమ ప్రస్ఫుటమ్ము

8. శ్రీ పి.ఎల్. నాగేశ్వర రావు

సీ.

చిరుత ప్రాయము నందుఁ జిన్నారి బృందమ్ము

పద్యవిద్యను నేర్పి పట్టుబట్టి

యవధానములలోన నద్భుత రీతిని

పృచ్ఛకాళిగ నిల్పి వినుతి కెక్కె

శార్దూల మత్తేభ చంపకమాలలు

సీసమ్ము కందముల్ వ్రాసియిచట

సంకీర్త్య శర్మకు సంధించి ప్రశ్నలన్

బ్రతిభను జూపుచుఁ బ్రణుతి కెక్కె!

తే.గీ.

తెలుగు యవధాన సీమలో వెలుగుచున్న

బాల మేధావి పదునైన పద్యములను

ధారగాఁ గురిపించగ ధన్యుడాయె!

వారి సాహితీ సేవకు వందనములు

****

గ్రంథ సంకలనము, కూర్పు: వెంకట్ కొత్తూర్. అశ్బర్న్, వర్జీనియా అమెరికా. జులై 26, 2026